# భోగి సంబురం..

బేగంపేట్ కుందన్‌బాగ్ అపార్ట్‌మెంట్స్‌లో జరిగిన భోగి వేడుకల్లో పాల్గొన్న స్థానికులు

బన్సీలాల్‌పేట్‌లో మహిళలు..

భోగి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, అపార్ట్‌మెంట్ వాసులు

చిక్కడపల్లి, జనవరి 13: గాంధీనగర్ డివిజన్‌లోని సిద్ధం శెట్టి టవర్స్ భోగి వేడుకల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు, పండుగలకు ఎంతో విశిష్టత ఉందన్నారు. భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.రామారావు, కార్యదర్శి బీఎస్ మూర్తి, వి.పద్మావతి, సుబ్బా రాయుడు, విజయ, జయప్రభ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

### భోగి మంటలు

**బన్సీలాల్‌పేట్:** న్యూబోయిగూడ ఐడీహెచ్‌కాలనీ మూడో బ్లాకు వద్ద భోగి మంటలు వేసుకుని సంబురాలు నిర్వహించిన మహిళలు

**అమీర్‌పేట్:** హైదరాబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ యూత్ కన్వీనర్ మణి దీప్ ఆధ్వర్యంలో బేగంపేట్ కుందన్‌బాగ్ అపార్ట్‌మెంట్స్‌లో జరిగిన భోగి వేడుకల్లో పాల్గొన్న స్థానికులు.

## జాగ్రత్తలు పాటించాలి

చిక్కడపల్లి, జనవరి 13: ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సాయంత్రం గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకుంటారని అన్నారు. గాలి పటాలు ఎగరవేసే సమయంలో తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని అన్నారు. చైనా మాంజా వాడరాదని కోరారు.

## పండుగ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చిక్కడపల్లి, జనవరి 12: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను కలిసి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలు, మోహన్, మాదవ్, టింకు పాల్గొన్నారు.

## ఎంఐఎం ఎమ్మెల్యేకు..

బేగంపేట్: రాంగోపాల్‌పేట్ డివిజన్ ఎంఐఎం డివిజన్ అధ్యక్షుడు అశోక్ సోమవారం ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌ను కలిసి భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దారు సలాం లోని పార్టీ కార్యాలయంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గడ్డమీది శ్రీనివాస్

చిక్కడపల్లి, జనవరి 13: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డమీది శ్రీనివాస్ సోమవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తున్నారనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెట్టిందని మండిపడ్డారు.

## కేవీ రమణాచారికి ఘన సత్కారం

చిక్కడపల్లి, జనవరి 13: హస్త కళాకారిణి డాక్టర్ పాశం కమల సృష్టించిన వైవిధ్య భరిత, అద్భుత హస్త కళాకారుల హర్ ఆర్ట్ గ్యాలరీని సోమవారం తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారుడు డాక్టర్ కేవీరమణా చారి సందర్శించారు. ఈ సందర్భంగా రమణాచారిని ఆర్ట్ గ్యాలరీ ఎండీ పీవీఎస్ ప్రసాదర్‌రావు, గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కమల ఘనంగా సన్మానించారు. అనంతరం రమణాచారి మాట్లాడుతూ కమల సృష్టించి కళాఖండాలు అంతర్జాయతీ స్థాయిలో ఉన్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ట్ గ్యాలరీ ప్రజాసంబంధాల చైర్మన్ సాంస్కృతిక రత్న డాక్టర్ కె.ధర్మారావు, అమరకాంత్‌రెడ్డి, కరుణకాకర్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, రఘురాం, సత్యనారాయణ పాల్గొన్నారు.

రమణాచారిని సన్మానిస్తున్న నిర్వాహకులు పీవీఎస్ ప్రసాదర్‌రావు, డాక్టర్ కమల

ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ వయోభారాన్ని ఖాతరు చేయకుండా వయోధికులు చేపడుతున్న సామాజిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు బీపీ దూబే, కార్యదర్శి కృష్ణదేవ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి, సభ్యులు ప్రసాద్, అరవింద్‌గౌడ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **– అమీర్‌పేట్, జనవరి 13:**

## ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్

మారేడ్‌పల్లి, జనవరి 13: ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు న్యాయ పోరాటం చేస్తామని కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి రొట్టెల సునీల్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న జరిగే 'వేల గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మారేడ్‌పల్లిలోని రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్ బస్తీలో సునీల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును ప్రతిఒక్కరు స్వాగతించాలని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎవరి వాటా వారు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎం.విజయరావు మాదిగ, బస్తీవాసులు పరుశురాములు, తాటికాయల ఏసు రత్నం, సుంచు బాలనరసింహ, తాడూరి అంజయ్య, భాస్కర్, లింగం, అశోక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

దుకాణంలో తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ రాజునాయక్

బాకారంలో మాంజాను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాంబాబు

చిక్కడపల్లి, జనవరి 13: చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ హెచ్చరించారు. పీఎస్ పరిధిలోని పాలమూరు బస్తీ, జవహర్ నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గాలి పటాల దుకాణాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు. చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణాదారులకు హెచ్చరించారు. నిషేధిత మంజా రోడ్లు, చెట్లపై తెగిపడి వాహనదారులు గాయాల పాలవుతున్నారని అన్నారు. అదే విధంగా పక్షులకు యమపాశంగా మారాయని అన్నారు. నిషేధిత మాంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవ్వరూ కూడా మాంజాను ఉపయోగించ రాదని, జాగ్రత్తలు పాటిస్తూ పతంగులు ఎగరవేయాలని సూచించారు.

### బాకారంలో తనిఖీలు

కవాడిగూడ: పతంగులు విక్రయించే షాపుల్లో నిషేధిత చైనా మాంజా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముషీరాబాద్ సర్కిల్ ఇనస్పెక్టర్ రాంబాబు హెచ్చరించారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సీఐ ఆధ్వర్యంలో పతంగులు, మాంజా విక్రయించే షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజా కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. చైనా మాంజాను విక్రయించవద్దని వ్యాపారస్తులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా చైనా మాంజాను విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు. తనిఖీల్లో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌తో రాజీనామా చేయించాలి



విలేకరుల సమావేశం అనంతరం నినదిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 13: సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో రాజీనామా చేయించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పల్లయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను రేవంత్ కొనుగోలు చేసి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపైకి ఉసిగొల్పడం సిగ్గుచేటన్నారు. ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసు నిర్బంధంతో పాలనను సాగించలేరని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు వీరేశ్, తులసిగౌడ్, రమేశ్, సోమన్న, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధికి కృషి

- కనువిందు చేస్తున్న పతంగులు
- తీపిని ఆస్వాదిస్తున్న స్వీట్ లవర్స్
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వేడుకల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో వెరైటీ పతంగులను ఎగుర వేసిన దృశ్యం

మహిళల సందడి

పతంగి వేడుకల్లో చిన్నారులు

వేడుకల్లో బంజారా మహిళ

కంటోన్మెంట్, జనవరి 13: ప్రపంచ స్థాయిలో రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పేలా అన్ని పండుగలను వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ఇందులో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్‌ను సోమవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ సంక్రాంతి నేపథ్యంలో నగరంలో నిర్వహించే పతంగుల పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల ప్రజలు నగరంలో నివసిస్తున్నారని, అందువల్ల ప్రభుత్వ ఆధ్వర్యంలో పతంగులు, మిఠాయిల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కైట్ ఫెస్టివల్ 16 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్లు, వివిధ రాష్ట్రాల నుంచి 60 మంది కైట్ ప్లయర్లు పాల్గొంటున్నారని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు 400కు పైగా స్టాళ్లలో సుమారు 1,200 రకాల స్వీట్లను తయారు చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వేడుకల ద్వారా వివిధ ప్రాంతాల ప్రజల సంస్కృతి, సంప్రదాయాలతోపాటు వంటకాలనూ తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డా.వెన్నెల, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, పర్యాటక శాఖ సంచాలకులు హనుమంతు కొండిబా, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్ డి.సోలంకి, క్లిక్, కన్వీనర్ లిబి బెంజిమన్, దేశీయ, అంతర్జాతీయ కైట్ ప్లేయర్స్ పాల్గొన్నారు

పతంగులను ఎగురవేస్తూ...

మాజీ ఎంపీ డాక్టర్ మందా జగన్నాథం రాష్ట్రానికి అందించిన సేవలు మరవలేనని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ అన్నారు. సోమవారం మందా జగన్నాథం భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మందా జగన్నాథం దళిత, బహుజనుల సంక్షేమం కోసం పాటుపడటంలో వారి కృషి ఎనలేనిదని అన్నారు. **– చిక్కడపల్లి, జనవరి 13:**